2

www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం , సెప్టెంబర్ 05, 2024


# గురువులకు పాదాభివందనం

## శాలువాలతో ఘన సన్మానం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అజ్ఞానాన్ని తొలగించి, విజ్ఞానాన్ని పంచి క్రమ శిక్షణను అలవర్చి జీవితాన్ని నడిపించి ఉపాధ్యాయ వత్తికే వన్నెతెచ్చిన ఉత్తమ ఉపాధ్యాయులు తోట సుదర్శన్, కుసుమ సర్వేశం, బైరి యాదగిరిలను వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి ఘనంగా సన్మానించారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఇంటికి వెళ్లి వారికి పాదాభివందనం చేశారు. వారి ఆశీర్వాదాలు పొందారు. ఉన్నత స్థానంలో





ఉన్న గురువులకు తాము ఏమిచ్చి రుణం తీర్చుకోలేమన్నారు. పూల బొకే, స్వీట్స్ అందజేసి శాలువాతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులైన గురువుల ఆరోగ్య పరిస్థితులు, వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వారు జీవించాలని కేశవ మూర్తి ఆకాంక్షించారు. గురువులు కూడా ఆయనను శభాష్ అంటూ ప్రశంసించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు తోట సుదర్శన్, కుసుమ సర్వేశం, బైరి యాదగిరి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో ఉపాధ్యాయ సమాజం విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బాధ్యత చాలా గొప్పదని వారు సూచించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో అధ్యాపకులది కీలక పాత్ర అని, అటువంటి గురువులను ప్రజా ప్రభుత్వం సమున్నత స్థానం కల్పించి గౌరవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మైదంశెట్టి సాంబయ్య, గడ్డం సాహిత్, మామిడి శ్రీదీప్ ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవాణికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని లక్ష్మీపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు లభించింది. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో శ్రీవాణికి అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా సన్మానాన్ని అందుకున్నారు. విద్యార్థులకు వివిధ రకాల వృక్షాల ద్వారా బోధన చేయడంతోపాటు రాష్ట్ర స్థాయి సెమినార్లకు, సైన్స్ ఫెయిర్ లో రాష్ట్ర స్థాయికి కూడా ఎన్నికయ్యారు. విద్యార్థులకు చేస్తున్న సేవలకు గాను జిల్లా విద్యాశాఖ ఈ అవార్డును అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలవద్ది రాజు, ఉపాధ్యాయులు రవి కుమార్, జ్యోతి అవార్డు పొందిన శ్రీవాణిని అభినందించారు.

## కుల గణన కోరుతూ రేపు రౌండ్ టేబుల్ సమావేశం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ అమలు కోరుతూ ఈ నెల 6న హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మధ్యాహ్నం 1 గంటకు ఆల్ పార్టీ, బీసీ కుల, ప్రజా సంఘాల, సామాజిక, ప్రగతిశీల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్క నాయకులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని సూచనలు, సలహాలు ఇచ్చి భవిష్యత్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటేల్ వనజ, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, నాయకులు కొడిపాక దేవిక, నాలుబాల రవికుమార్,గొల్లపల్లి వీరస్వామి, మామిడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శంబునిపేటలోని అభ్యాస స్కూల్ లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ మీర్జా అఖిల్ ఉల్లా బేగ్ మాట్లాడుతూ ఉపాధ్యాడు నిరంతరం వెలుగునిచ్చే కొవ్వత్తి వంటి వారన్నారు. వారి సేవలు కొనియాడాలంటే కొన్ని గ్రంథాలే కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓగా హిబా హిరం, ఏంఈఓగా కేడల ప్రణతి, కరస్పాండెంట్ గా రూప్ సాగర్, ప్రిన్సిపాల్ డి లాస్య, ఇంచార్జులుగా సిరిచందన, శిరీష, నూరుల్ హక్, ఉపాధ్యాయులుగా అవినాష్, సహస్ర, రిషిత, శైవిషాల్, పీఈటీలుగా మిత్రానంద్, రాకేష్ వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శిరీష, కోల రాము, ప్రియాంక, భారతి, రజినీ, ఉపాధ్యాయ బృందం పాల్గొని తమ సందేశం ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు స్వీట్ పంపిణీ చేశారు.

# ఘనంగా గురుపూజోత్సవం



- 59 మంది ప్రభుత్వ, ప్రైవేట్
- ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఆకుతోట ఫంక్షన్ హాలులో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ పిల్లలను ఉన్నతలుగా తీర్చిదిద్దంలో తల్లిదండ్రుల తర్వాత గురువులే బాధ్యత వహించాలన్నారు. ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన మొదటిసారిగా 30 మంది టీచర్లకు పదోన్నతి కల్పించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రిదని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల దినోత్సవం వేదికగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ, జిల్లా సైన్స్ టీచర్ శ్రీనివాస్, జిల్లాలో గుర్తింపు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.